# <u>అదివో చూడరో అందరు మొక్కరో</u>

అన్నమాచార్య

అదివో చూడరో అందరు మొక్కరో ।
గుదిగొని బ్రహ్మము కోనేటిదరిని ॥

రవిమండలమున రంజిల్లు తేజము ।
దివి జంద్రుని తేజము ।
భువి ననలంబున బొడమిన తేజము ।
వివిధంబులైన విశ్వ తేజము ॥

క్షీరాంబుధిలో జెలగు సాకారము ।
సారె వైకుంఠపు సాకారము ।
ఈరీతి యోగీంద్రులెంచు సాకారము ।
సారెకు జగముల సాకారము ॥

పొలసిన యాగంబులలో ఫలమును ।
పలుతపములలో ఫలమును ।
తలచిన తలపుల దానఫలంబును ।
బలిమి శ్రీ వేంకటపతియే ఫలము ॥